నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | మంగళవారం 27 ఫిబ్రవరి 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

లక్షెట్టిపేటలో అతిరుద్ర మహాయాగం


అతిరుద్రయాగంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

లక్షెట్టిపేట, ఫిబ్రవరి26 : పట్టణంలో సోమవారం నిర్వహించిన అతిరుద్ర మహాయాగంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌రావు, బీఆర్ఎస్ యువ నాయకులు విజిత్‌రావు పాల్గొన్నారు. శివపార్వతులను దర్శించుకున్నారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పండితుడు భరద్వాజ్, మున్సిపల్ చైర్మన్ కాంతయ్య, వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్‌గౌడ్, మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొత్త వెంకటేశ్వర్లు, వెంకటస్వామిగౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు చింత అరుణ్‌కుమార్, యాగం ట్రస్ట్ సభ్యులు చెట్ల రమేశ్, నల్మాసు శ్రీనివాస్, కౌన్సిలర్లు సువర్ణ, ఉత్తూరి రవీందర్ ఉన్నారు.

చెన్నూర్ శివాలయంలో పాట చిత్రీకరణ

చెన్నూర్ పెద్ద చెరువు ప్రాంతంలో పాట చిత్రీకరిస్తున్న బృందం

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 26 : పట్టణంలోని శివాలయం ప్రాంతంలో సోమవారం శివరాత్రి పాటను చిత్రీకరించారు. మల్లెల వికాస్ రెడ్డి పర్యవేక్షణలో యూట్యూబ్ ఫేమ్ జాను లిరి, కార్తీక్ మెయిన్ లీడ్స్‌గా, అరుణ్ కొనగిరి సినిమాటోగ్రఫీలో ఈ సాంగ్ చిత్రీకరిస్తున్నారు. త్వరలోనే సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు బృందం సభ్యులు తెలిపారు.

లక్ష బస్తాలు మాయం

సిర్పూర్(టీ)లోని మిల్లుల్లో కనిపించకుండా పోయిన ధాన్యం

- మొన్న 'లక్ష్మీ నరసింహా'లో 36 వేలు.. నేడు 'శ్రీసాయి బాలాజీ'లో 69 వేల బస్తాలు..
- అధికారుల తనిఖీల్లో వెలుగు చూస్తున్న మిల్లర్ల అక్రమాలు
- కేవలం రెండు మిల్లుల్లోనే రూ. 8.90 కోట్ల విలువైన వడ్లు స్వాహా
- మరి మిగతా 18 మిల్లుల్లో పరిస్థితి ఏమిటో..?
- అధికారులకు తెలిసే గోల్‌మాల్ అంటూ ఆరోపణలు
- సమీపిస్తున్న సీఎంఆర్ గడువు

కుమ్రం భీం ఆసిఫాబాద్(నమస్తే తెలంగాణ)/సిర్పూర్(టీ) , ఫిబ్రవరి 26 : వారం క్రితం సిర్పూర్(టీ) మండలం వేంపల్లిలోని లక్ష్మీ నరసింహా రైస్ మిల్లులో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన దాడుల్లో రూ. 3 కోట్ల విలువగల 36 వేల బస్తాల ధాన్యం కనబడకుండా పోగా, తాజాగా.. సోమవారం శ్రీ సాయి బాలాజీ ఆగ్రో టెక్ రైస్‌మిల్లులో చేసిన తనిఖీల్లో రూ. 5.90 కోట్ల విలువైన 69,394 బస్తాల ధాన్యం మాయమవ్వడం విమర్శలకు తావిస్తున్నది. గతేడాది రబీ సీజన్‌కు సంబంధించిన వడ్లు.. ప్రస్తుతం సీఎంఆర్ గడువు సమీపిస్తున్న సమయంలో కనబడకుండా పోవడం వెనుక అంతర్యమేమిటన్న ప్రశ్న తలెత్తుతున్నది. అధికారులకు తెలిసే.. మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతున్నారనడానికి ఈ ఘటనలే నిదర్శనమని పలువురు ఆరోపిస్తున్నారు.

వెంకట్రావ్‌పేట్‌లోని సాయి బాలాజీ రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

రూ. 5.90 కోట్ల విలువ..

సోమవారం నిర్వహించిన తనిఖీల్లో కళ్లు చెదిరే వాస్తవాలను అధికారులు గుర్తించారు. గత రబీ సీజన్(2022-23)కు సంబంధించి 37,025 బస్తాలు ఉండాల్సింది. కానీ మిల్లులో కేవలం 9,639 బస్తాలే ఉన్నాయి. 27,386 బస్తాలు కనిపించడం లేదు. ఇక 2023-24కు సంబంధించి 42,130 బస్తాలు ఉండాలి. కానీ.. కేవలం 122 బస్తాలే ఉన్నాయి. మొత్తం 69,394 ధాన్యం బస్తాలు తక్కువగా వచ్చాయి. వీటి విలువ మొత్తం రూ. 5 కోట్ల 90 లక్షలుగా అధికారులు గుర్తించారు. ఈ రిపోర్టును అదనపు కలెక్టర్‌కు పంపించి కేసు నమోదు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

అప్పగించింది కేవలం 8,120 క్వింటాళ్లే..

రబీ సీజన్ (2022-23)కు సంబంధించి 1,62,110 క్వింటాళ్ల బియ్యాన్ని జిల్లాలోని 20 మిల్లులు ఎఫ్‌సీఐకి అప్పగించాలి. సీఎంఆర్ ఇచ్చే గడువు గత నెలలోనే ముగిసినప్పటికీ, ప్రభుత్వం ఈ నెల 29 వరకు గడువు పొడిగించింది. ఇప్పటి వరకు రైస్ మిల్లర్లనుంచి కేవలం 8,120 క్వింటాళ్ల బియ్యం మాత్రమే ఎఫ్‌సీఐకి అందాయి. మిగతా 1,53,990 క్వింటాళ్ల బియ్యం సరఫరా కావాల్సి ఉంది. కానీ.. సీఎంఆర్ ఇచ్చే విషయంలో మిల్లర్ల తీరు విమర్శలకు తావిస్తున్నది.

రైస్ మిల్లు తాళాలు పగులగొడుతున్న విజిలెన్స్ అధికారులు

రెండు మిల్లుల్లోనే 1.05 లక్షల బస్తాలు మిస్

జిల్లాలోని సిర్పూర్-టీ వేంపల్లిలోని రెండు రైస్ మిల్లుల్లోనే దాదాపు 1,05,394 వేల ధాన్యం బస్తాలు కనపడకుండా పోయిన విషయం చర్చనీయాంశంగా మారింది. వీటి విలువ రూ. 8 కోట్ల 90 లక్షల వరకు ఉంటుంది. కేవలం రెండు మిల్లులోనే ఈ స్థాయిలో ధాన్యం గోల్‌మాల్ జరిగితే.. మొత్తం 20 రైస్ మిల్లులో పరిస్థితి ఎలా ఉందో తనిఖీలు చేస్తే బయటపడుతుంది. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతులు పండించిన ధాన్యాన్ని లేవీకి ఇస్తున్నారు. దీనికి జిల్లాలోని రైస్‌మిల్లులకు రెవెన్యూ అధికారులు, సివిల్ సప్లయ్ అధికారులు ఇస్తున్నారు. అధికారులు, రైస్ మిల్లర్లతో లోపాయికారి ఒప్పందాలతోనే ఇలాంటి అవినీతికి ఆస్కారం కలుగుతోందనే అనుమానాలు కలుగుతున్నాయి. రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు ఎప్పటికప్పుడు మిల్లులను పర్యవేక్షించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ధాన్యం బస్తాల మిస్సింగ్ విషయం రాష్ట్ర స్థాయి అధికారులకు తెలియడంతో.. జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అధికారులు హడావుడిగా తనిఖీలు చేపడుతున్నారు. దీనినిబట్టి వీరి వ్యవహారం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇంత భారీ మొత్తంలో వడ్లు మాయం కాగా, సరైన విచారణ చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తున్నది. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి.. వ్యాపారులకు అమ్ముకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి.

ఆసిఫాబాద్ కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు

పాత పద్ధతిలోనే ప్రమోషన్లు ఇవ్వాలి

- అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల డిమాండ్
- సీఐటీయూతో కలిసి మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 26 : పాత పద్ధతిలోనే ప్రమోషన్లు ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. కలెక్టరేట్‌కు చేరుకొని ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భానుమతి మాట్లాడుతూ అంగన్‌వాడీ హెల్పర్ల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. అంగన్‌వాడీ హెల్పర్లు వేమునూరి నిర్మల, అమృత, స్వాతి మాట్లాడుతూ 20 ఏళ్లుగా అంగన్‌వాడీ హెల్పర్లుగా పని చేస్తున్నామని, గత ప్రభుత్వం పదోతరగతితో ప్రమోషన్లు ఇచ్చిందని, ప్రస్తుతం ఇంటర్మీడియట్ అర్హత పెట్టడం సరికాదని, పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది అంగన్ వాడీ హెల్పర్లు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఏవో రాజేశ్వర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రకాశ్, అంగన్ వాడీ యూనియన్ జిల్లా నాయకులు, హెల్పర్లు విరోనిక, రాజేశ్వరి, స్వరూప, స్వాతి, లావణ్య, మధులత, అనూష, పద్మ, ప్రవంతి, కౌసల్య, మీనాక్షి, శారద పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మంచిర్యాల డీఈవో యాదయ్య

కాసిపేట, ఫిబ్రవరి 26 : పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని మంచిర్యాల డీఈవో యాదయ్య పేర్కొన్నారు. సోమవారం కాసిపేటలోని రైతు వేదికలో మండల నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేశ్ అధ్యక్షతన మండలంలోని అన్ని పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత, అత్యధిక జీపీఏ సాధనే ధ్యేయంగా అవగాహన సదస్సు, ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యాధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పదో తరగతి మొదటి మెట్టని, ఉన్నతంగా మార్కులు సాధించాల్సిన అవసరం ఉందని, భయం వీడి ఇష్టంతో చదువుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు సైకాలజిస్ట్, సబ్జెక్టు నిపుణులతో టైమ్ మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, పరీక్ష పత్రంపై అవగాహన, పరీక్షలపై భయం పోగట్టడం, మంచి ఉత్తీర్ణత సాధించడం అంశాలపై వివరించి, విద్యార్థుల ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, సెక్టోరల్ ఆఫీసర్ చౌదరి, డీసీఈబీ భీంరావు, మండల నోడల్ అధికారి రాథోడ్ రమేశ్, మోటివేటర్ మహిపాల్, ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య, హెచ్ఎంలు సాంబమూర్తి, సుధాకర్ నాయక్, ఎంపీవో నాగరాజు, సబ్జెక్టు నిపుణులు రమేశ్, మధుసూదన్ శర్మ, సెఫియుద్దీన్, సతీశ్, రాజేశం, చంద్రవాస్, మధూకర్, ఉపాధ్యాయులు బండ శాంకరి, అరుణ, రమణారెడ్డి, సీసీవో రాంబాబు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రజావాణిలో కలెక్టర్ బదావత్ సంతోష్
- అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం

నస్పూర్, ఫిబ్రవరి 26 : ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తామని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలిసి ప్రజావాణిలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

ప్రజావాణి కార్యక్రమానికి 16 శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరు కావడంపై కలెక్టర్ బదావత్ సంతోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. గైర్హాజరయ్యే అధికారులు సరైన వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

హైదరాబాద్‌కు వెళ్లి..

హైదరాబాద్‌లోని ప్రజావాణికి జిల్లా నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివెళ్తున్నారు. వ్యయప్రయాసాల కోర్చి వెళ్లి ఫిర్యాదులు అందజేస్తుండగా, ఏమాత్రం ఫలితం లేకుండా పోతుంది. ఇప్పటి వరకు మంచిర్యాల జిల్లా నుంచి 527 అర్జీలు అందగా, కేవలం 93 మాత్రమే పరిష్కారమయ్యాయి. ఈ విషయమై జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

పరీక్షలంటే నైపుణ్యాన్ని వెలికితీసే వేడుకలు

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 26 : పరీక్షలంటే విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసే వేడుకలని జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య అన్నారు. సోమవారం సాయంత్రం ముస్లిమైనార్టీ ఫంక్షన్ హాలులో ప్రభుత్వ, లోకల్‌బాడీ, కేజీబీవీ, టీఎస్ఎంఎస్ పాఠశాలలకు చెందిన 377 మంది పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్, అవేర్నెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పదో తరగతిలో మంచి గ్రేడ్ సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఎక్స్‌ఫర్ట్ టీచర్లతో విద్యార్థులకు మెళకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జాడి పోచయ్య, డీసీఈబీ కార్యదర్శి భీంరావు, ఎస్‌వోలు చౌదరి, యశోద, హెచ్ఎంలు పాల్గొన్నారు.

రాళ్ల వాగులో దొంగలు

- జోరుగా ఇసుక, బండరాయి రవాణా
- పగలు రాళ్లు కొట్టి.. రాత్రి తరలింపు
- ప్రతి రోజూ వందలాది వాహనాల్లో చేరవేస్తున్న అక్రమార్కులు
- కన్నెత్తి చూడని అధికారులు

ఇంటి నిర్మాణానికి వేసిన బండరాళ్లు

వాగులో నుంచి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న బండరాళ్లు

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 26 : జిల్లా కేంద్రంలోని రాళ్లవాగును కొందరు చెరబడుతున్నారు. నిన్న మొన్నటి దాకా ఇసుకను ఎత్తుకెళ్లిన దొంగలు.. నేడు వాగులో తేలిన బండలను సైతం వదలడం లేదు. రాళ్లను పగుల గొట్టి తరలించుకుపోతూ అందినకాడికి దండుకుంటున్నారు. మంచిర్యాల నుంచి మందమర్రి మండలం బొక్కలగుట్ట, కుర్మపల్లి గ్రామాల వరకు విస్తరించి ఉన్న ఈ వాగు వెంట ప్రతిరోజూ వందలాది వాహనాల్లో బండరాయితో పాటు ఇసుక కూడా తరలిపోతున్నది. జిల్లా కేంద్రానికి మూడు, నాలుగు కిలో మీటర్ల దూరంలోనున్న ఈ వాగులో యథేచ్ఛగా దందా సాగుతుండగా, అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

పగలు బండలు కొట్టి.. రాత్రి తరలింపు..

అక్రమార్కులు పగలు వాగులో ఉన్న రాళ్లను ముక్కలుగా పగులగొడుతున్నారు. రాత్రి కాగానే ట్రాక్టర్ల ద్వారా తరలించడం చేస్తున్నారు. మరికొందరైతే వాగుకు సమీపాన కుప్పలు పోస్తున్నారు. వాగు వెంట ఎక్కడ చూసినా బండరాళ్ల కుప్పలే దర్శనమిస్తున్నాయి. నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి ముందుగానే ఆర్డర్ తీసుకొని బండను చేరవేస్తున్నారు. ఇలా ప్రభుత్వ ఆదాయానికి కూడా గండిపెడుతున్నారు.

కన్నెత్తి చూడని అధికారులు..

ప్రతి రోజూ వందల సంఖ్యలో వాహనాల్లో బండరాయి తరలిపోతుండగా, సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దందా అంతా ఆయా శాఖల అధికారులకు తెలిసే జరుగుతుందని తెలుస్తున్నది.

బండలు తీయడంతో వాగులో ఏర్పడిన గుంతలు

చర్యలు తీసుకుంటాం

మంచిర్యాల సమీపంలోని రాళ్లవాగు నుంచి గ్రానైట్ తరలిపోతున్న విషయం మా దృష్టికి రాలేదు. ఇకపై అక్రమ గ్రానైట్ తరలింపు పాయింట్లను గుర్తిస్తాం. తరలిస్తున్న వారిపై చట్ట రీ త్యా చర్యలు తీసుకుంటాం. ఇసుక, గ్రానైట్ అక్ర మ దందా చేస్తున్న వాహనాలపై దృష్టి సారిస్తాం. అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం. ప్రజలు సైతం సహకరించాలి. అక్రమంగా జరిగే ఏ విషయాన్ని అయినా మాకు తెలియజేయాలి.

- బాలు నాయక్, మైనింగ్ ఏడీ, మంచిర్యాల

సంత్ సేవాలాల్ సేవలు చిరస్మరణీయం

ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ సహదేవరావు

- ఆసిఫాబాద్ కలెక్టర్ హేమంత్ బోర్కడే
- ఘనంగా జయంతి ఉత్సవాలు
- పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 26 : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అందించిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ సమీపంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తన బోధనల ద్వారా బంజారాలను సన్మార్గంలో నడిపించేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రజా శ్రేయస్సు కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా ఉండాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు గోపాల్ నాయక్, సేవాలాల్ సమితి అధ్యక్షుడు రాంబాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రవి నాయక్, నాయకులు విశ్వప్రసాద్, ఆత్మారామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను జయప్రదం చేయాలి

జిల్లా కేంద్రంలోని సందీప్‌నగర్‌లోగల శివాలయంలో శివరాత్రికి నిర్వహించే శివపార్వతుల కల్యాణ ఉత్సవాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం తన నివాసంలో కమిటీ సభ్యులతో కలసి వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. అశోక్, శంకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

జైనూర్‌లో కల్యాణ లక్ష్మి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

జైనూర్, ఫిబ్రవరి 26 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద యువతుల పెళ్లికి అండగా నిలిచేందుకు కల్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమర తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపీపీ చీరలే లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంతియాజ్‌లాల, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కుమర భగవాన్ రావు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే

రైల్వే అండర్ బ్రిడ్జిలు ప్రారంభించిన ప్రధాని

'అమృత్ భారత్ స్టేషన్'లో భాగంగా వర్చువల్ విధానంలో పలుచోట్ల ప్రారంభోత్సవాలు

తాండూర్/బెల్లంపల్లి రూరల్/కాగజ్‌నగర్ ఎస్పీఎం, ఫిబ్రవరి 26 : అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సోమవారం తాండూరు మండల పరిధిలోని రేచిని రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలోగల కాసిపేట రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ)ని, బెల్లంపల్లి మండలం కన్నాల ప్రాంతంలోని రైల్వే అండర్ ప్రాసెస్ బ్రిడ్జిని, కాగజ్‌నగర్ మండలం శివపూర్ బారేగూడలోని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల రైల్వే అధికారులు, పలువురు ప్రముఖులు పాల్గొని మాట్లాడారు. కన్నాల ప్రాంతంలోని రైల్వే అండర్ ప్రాసెస్ బ్రిడ్జిని ఎమ్మెల్యే గడ్డం వినోద్ కూడా ప్రారంభించారు. రైల్వే శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్, ఉపన్యాస, పాటలు తదితర పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు ప్రశంసా పత్రాలతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కాసిపేటలో ఎంపీడీవో పీ శ్రీనివాస్, రైల్వే శాఖ బెల్లంపల్లి ఏడీఈఈ (టీఆర్‌డీ) ముఖేశ్, ఫుడ్ కార్పొరేషన్ సభ్యుడు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులుగం తిరుపతి, ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్ కుమార్, మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, రెబ్బెన జడ్పీటీసీ సంతోష్, కాసిపేట మాజీ సర్పంచ్ ఆస్ప రమేశ్, నాయకులు పాగిడి చిరంజీవి, సిద్ధం మల్లేశ్, సొల్లు లక్ష్మి, గోలెం తిరుపతి, రైల్వే అధికారులు అప్జల్, ప్రేమ్‌కుమార్, ఎంఎస్ శ్రీనివాస్, కన్నాలలో బెల్లంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు జక్కుల శ్వేత, మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్‌యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు మునిమంద రమేశ్, బారేగూడలో ఆసిఫాబాద్ కలెక్టర్ హేమంత్ బోర్కడే, జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాండూర్: మాట్లాడుతున్న ఎంపీడీవో పీ శ్రీనివాస్

యువతకు బాసటగా నిలుస్తాం

- ఆసిఫాబాద్ ఎస్పీ సురేశ్‌కుమార్
- జాబ్ మేళాకు విశేష స్పందన
- 3 వేల మంది హాజరు
- 815 మందికి ఉద్యోగాలు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి26 : నిరుద్యోగ యువతీ యువకులకు బాసటగా నిలుస్తామని ఎస్పీ సురేశ్‌కుమార్ అన్నారు. పోలీసులు మీ కోసంలో భాగంగా జిల్లా కేంద్రంలోని టాటియా గార్డెన్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జిల్లా వ్యాప్తంగా దాదాపు 3 వేల మంది హాజరయ్యారు. ఇందులో 815 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగులకు ప్రైవేట్ రంగాల్లో ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. చదువుకున్న ప్రతి వ్యక్తీ నిరుద్యోగిగా మిగలకూడదనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, నైపుణ్యాలను మెగుపరుచుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉద్యోగం పొందిన వారికి జాయినింగ్ లెటర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డీఎస్పీలు సదయ్య,కరుణాకర్, ఎస్సీ సీఐ రాణా ప్రతాప్, డీసీఆర్బీ సీఐ రమేశ్, సీఐలు సతీశ్, శ్రీనివాస్, నాగరాజు, చిట్టిబాబు, సాదిక్ పాషా, శంకరయ్య, ఆర్ఐ లు పెద్దన్న, అంజన్న, కిరణ్‌కుమార్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ సురేశ్ కుమార్